# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం
ఆగస్టు 7, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-







# ఏదీ సమాఖ్య స్ఫూర్తి?

## నీతి ఆయోగ్ వ్యవస్థ నిష్క్రియాపరత్వం

## కఠోర వివక్షతో రాష్ట్రాలను బలహీనం చేస్తున్న కేంద్రం

## గవర్నింగ్ కౌన్సిల్‌లో సీఎంలకు లేని ప్రాధాన్యం

## నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం కేసీఆర్ బహిష్కరణ

హైదరాబాద్: ఆదివారం ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు సీఎం కేసీఆర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ ద్వారా తన నిరసన తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథకు రూ. 19,500 కోట్లు గ్రాంట్, మిషన్ కాకతీయకు రూ. 5 వేల కోట్లు గ్రాండ్ ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసిందన్నారు. అయితే నీతి ఆయోగ్ సిఫార్సులను కేంద్ర పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పూర్తయినా నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిధుల కేటాయింపు విషయంలో గందరగోళం ఉందని, ఉద్దేశ్యపూర్వకంగా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. మోదీకి రాసిన లేఖలో కేంద్ర విధానాలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఇటీవల రాష్ట్రాలు చేసే అప్పులపై కేంద్ర కొత్త నిబంధన తీసుకొచ్చిందన్న కేసీఆర్.. ఈ కొత్త నిబంధనలతో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి బ్రేక్ పడుతుందని అన్నారు.. నీతి ఆయోగ్ అనేది నిరర్ధక సంస్థగా మారిపోయిందని విమర్శించారు. 'రాష్ట్రాలు అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కేంద్రానివి అన్నీ ఏకపక్ష నిర్ణయాలు. దేశం సంక్లిష్ట పరిస్థితిలో ఉంది. రూపాయి విలువ పడిపోయింది. నిరుద్యోగం పెరిగిపోయింది. ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఇలాంటి ముఖ్య అంశాలపై నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. ఢిల్లీలో కూడా నీళ్లు దొరకడం లేదు. నీతి ఆయోగ్ ఏం చేసింది. కోట్లాది మంది ప్రజలపై ప్రభావం చూపే అంశాలపై చర్చ జరగడం లేదు. కేంద్రం నిస్తేజంగా చూస్తూ ఉండిపోతుంది. దేశంలో మత సామరస్యం దెబ్బతినేలా కొందరు నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అయినా కేంద్రం ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సమాఖ్య స్ఫూర్తిగా విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. దేశంలో రోజురోజుకు పరిస్థితులు దిగజారిపోతున్నాయి. కేంద్ర విధానాలతో దేశంలో రైతాంగం బాగా దెబ్బతింది. రైతుల పెట్టుబడి డబుల్ అయ్యింది. సంపాదన డబుల్ అవ్వలేదు. దేశంలో ద్వేషం, అసహనం పెరిగిపోతున్నాయి.' అని సీఎం కేసీఆర్ కేంద్రం, నీతి ఆయోగ్‌పై నిప్పులు చెరిగారు.


# మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలి

## లేదా వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీహెచ్, డీఎంఈ నేరుగా హాజరుకావాలి

## లిక్కర్ డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుపై హైకోర్టు స్పష్టీకరణ



హైదరాబాద్: లిక్కర్ డీ ఎడిక్షన్ (మద్యానికి బానిసైన వారిని ఆ అలవాటు మాన్పించేలా చికిత్స ఇచ్చే) కేంద్రాల ఏర్పాటుపై మూడు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. లేని పక్షంలో తదుపరి వాయిదాకు వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్(డీహెచ్), డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లు నేరుగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్ డీ ఎడిక్షన్, లిక్కర్ డీ ఎడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జీవోలో ఉన్నా.. ప్రభుత్వం ఆ మేరకు చర్యలు తీసుకోవడం లేదంటూ అడ్వొకేట్, సామాజిక కార్యకర్త మామిడి వేణుమాధవ్ హైకోర్టులో 2016లో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. వేణుమాధవ్ వాదనలు వినిపిస్తూ.. డీ ఎడిక్షన్ కేంద్రాలను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తామని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013లో జీవో ఇచ్చిందన్నారు. పిటిషన్ దాఖలు చేసి ఆరేళ్లవుతున్నా ప్రతివాదులు ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకుండా కాల యాపన చేస్తున్నారని చెప్పారు.



# టార్గెట్ కాంగ్రెస్ ..!

## బిజెపి, టిఆర్ఎస్ లక్ష్యం ఒక్కటే

## కాంగ్రెస్ ను ఖాళీ చేయడమే

## కొనసాగుతున్న బిజెపి ఆపరేషన్ ఆకర్ష్

## కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి త్వరలో భారీ వలసలు

కాంగ్రెస్ పార్టీ , బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నాయకత్వాలు చేస్తున్న ఆపరేషన్ ఆకర్ష్ తో ఉక్కిరి, బిక్కిరి అవుతుంది. కీలక నేతలను కాపాడుకునేందుకు పడరాని పాట్ల ను పడుతుంది. నిన్న మొన్నటి వరకు టిఆర్ఎస్ విసిరిన ఆపరేషన్ ఆకర్ష్ వలకు పార్టీ తరపున గెలిచిన 12 మంది శాసనసభ్యులు చిక్కితే, ఇప్పుడు బిజెపి విసురుతున్న ఆకర్ష్ మంత్రానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ చిక్కారు. ఇంకా ఎంతమంది ఈ ఆపరేషన్ ఆకర్ష్ కు ఆకర్షితులవుతారో నన్న ఆందోళన, టిపిసిసి నాయకత్వాన్ని వేధిస్తోంది. బిజెపి దూకుడు చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీలోని మరి కొంతమంది కీలక నేతలు కమలం గూటికి చేరే అవకాశాలు లేకపోలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు ఆయన సోదరుడు భువనగిరి ఎంపీ, పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి ని కూడా కమలం గూటికి చేర్చేందుకు తీవ్ర ప్రయత్నాలే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే రాజీనామా చేయడం, త్వరలోనే శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించడం... కాంగ్రెస్ లో కొనసాగుతున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టాయి. ప్రతి ఒక్కరూ ఇప్పుడు ఆయన పార్టీలో కొనసాగుతారా? లేదా?? అని అనుమానపు చూపులు చూసే పరిస్థితి నెలకొంది. ఇక చండూరు వేదికగా జరిగిన బహిరంగ సభలో టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తే, కోమటిరెడ్డి ని పొమ్మను లేక పొగ పెడుతున్నారెమో నన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అసలే, టిఆర్ఎస్, బిజెపి లు ఒకవైపు అపరేషన్ ఆకర్ష్ తో ఉక్కిరి, బిక్కిరి చేస్తుంటే, పార్టీ లో ఉన్న గ్రూప్ రాజకీయాలతో కార్యకర్తలు విసిగి పోతున్నారు. ఇక ఈనెల 21వ తేదీన బిజెపి లోకి పెద్ద ఎత్తున వలసలు ఖాయమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇందులో పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నుంచి నేతలు వలసలు ఉండనున్నాయని అంటున్నారు. చూడాలి మరి...బిజెపి, టిఆర్ఎస్ నుంచి ఎదురు కానున్న ఆపరేషన్ ఆకర్ష్ ను ఎదుర్కొని తమ క్యాడర్ ను, నేతలను కాంగ్రెస్ నాయకత్వం కాపాడు కుంటుదో ?!.

– బద్దుల శ్రీధర్ యాదవ్


# జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

వార్త మిర్రర్ తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావాలి.
అర్హత, అనుభవం బట్టి వేతనం ఉంటుంది.
ఇతర వివరాలకు సంప్రదించండి

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జ్, వార్త మిర్రర్ డైలీ
9949222450


# బయటపడ్డ మోడీ, కెసిఆర్ చీకటి ఒప్పందం

## నీతి ఆయోగ్ సమావేశానికి డుమ్మా అంటే... కెసిఆర్ , మోడీ కి సపోర్ట్ చేసినట్లే .. రాష్ట్రంపై ప్రధాని శీత కన్ను

## నరేంద్ర మోడీ, కేసీఆర్ లు నాణేనికి ఒకే వైపు ఉన్నారు: టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



హైదరాబాద్, వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంతో కలిసి మెలిసి ఉన్నారు . నీతి ఆయోగ్ కార్యక్రమానికి హాజరై రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై అడుగుతారని అందరూ అనుకున్నాం . రాష్ట్రానికి రావలసిన నిధులపై సమావేశంలో నిలదీయవచ్చు కదా ? మరోసారి కేసీఆర్ మోడీ చీకటి ఒప్పందం బయటపడింది . నీతి ఆయోగ్ రాష్ట్రనికి అనేక ప్రాజెక్టులకు నిధులు రావాలని గతంలో చెప్పింది . రాష్ట్రానికి రావాల్సిన నిధులపై సమావేశంలో పాల్గొని మోడీ నిలదీయండి . ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలపై డిమాండ్ చేయండి . మిషన్ భగీరథ ఇతర పథకాలలో రావాల్సిన నిధులపై సమావేశానికిహాజరై మోడీని నిలదీయండి . మీరు నీతిఅయోగ్ సమావేశానికి హాజరు కాకపోతే మీరు మోదీకి సపోర్ట్ . గతంలో గుజరాత్లో వరదలు వస్తే ముందస్తులో భాగంగా 1000 కోట్లు మంజూరు చేశారు . కానీ రాష్ట్రంలో వర్షాలు వస్తే ఇంతవరకు ఒక్క రూపాయి కేటాయించలేదు .. రాష్ట్రంపై ప్రధాని సీత కన్ను వేశారు . ముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేస్తున్నారు . స్వయంగా చెప్పారు . గతంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని బిల్లులు వేశపెట్టిన టిఆర్ఎస్ పార్టీ సపోర్ట్ చేసింది . గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతిదానికి కేంద్ర ప్రభుత్వానికి సపోర్ట్ చేస్తూ వచ్చారు . మాటలైతే మోడీ కి వ్యతిరేకంగా ఉన్నాయి కానీ చేతులు మాత్రం అనుకూలంగా ఉన్నాయి . తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను మోడీని ఒకేలా చూస్తున్నారు . గతంలో శాసనసభ సమావేశాలు 50 రోజుల పాటు జరిగేది . ముఖ్యమంత్రి కేసీఆర్ అయ్యాక అది 20 రోజుల పరిమితమైంది . విజిలెన్స్ ద్వారా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకునేవారు . దర్యాప్తు సంస్థలు గతంలో తప్పులు చేసిన వారిపైనే చర్య తీసుకునేవారు . ఈరోజు వాటిని అన్నింటిని విధ్వం చేసి ప్రశ్నించే వారిని వేధిస్తున్నారు . ఇంటెలిజెన్స్ గతంలో నేరాలు చేసిన వారు టెర్రరిస్టుల పైన మెగా పెట్టేవారు . కానీ ప్రస్తుతం ఈ దర్యాప్త సంస్థలను ప్రతిపక్ష నాయకులపై పెట్టారు . పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ వినని వారిని వేధింపులకు గురి చేస్తున్నారు .

## ఎవరి కుట్రలో భాగం .! నాటి నుంచి నేటి వరకు మునుగోడు బీసీలకు ఆ మెడ దూరం..!

# ప్రధాన పార్టీలు మునుగోడు లో బీసీలకు మొండి చేయనా..!!




టిఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి .. బిజెపి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. కాంగ్రెస్ నుంచి చల్ల మల్ల కృష్ణారెడ్డి.. పేర్లు ఖరారు అవుతున్నట్లు ప్రచారం జోరుగా జరుగుతుంది .. మరి మునుగోడులో బీసీల పరిస్థితి ఏంటి.. నియోజకవర్గంలో ఇప్పటికే బీసీ ఉద్యమాలు ఎన్నో జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు బీసీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా. బీసీలను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని బిసి నాయకులు అంటున్నారు.. కాంగ్రెస్ లో బీసీ నాయకులు లేరా బిజెపిలో బీసీ నాయకులు లేరా. టిఆర్ఎస్ లో బీసీ నాయకులు లేరా. బీసీల ఆత్మగౌరవం మీద దెబ్బ కొడుతున్న ప్రధాన పార్టీలు.. అని. బీసీ సంక్షేమ సంఘ నాయకులు బీసీ యువజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి మునుగోడు గడ్డమీద బీసీ ఉద్యమ నాయకులు ఉన్న ప్రాంతం బీసీలను సంఘటిత పరిచిన నాయకులు ఉన్న మునుగోడు నియోజకవర్గం లో ఈ ప్రాంత బీసీలకు అవకాశాలు ఇవ్వరా. అంటున్నారు బీసీ నాయకులు నియోజకవర్గంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్. ముదిరాజ్ నాయకుడు నారా బోయిన రవి చేనేత నాయకులు కర్నాటి విద్యాసాగర్ కర్నాటి శ్రీనివాసులు పున్నం కైలాస్ జర్నలిస్టు ఉద్యమ నేత పల్లె రవికుమార్ సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలామెట్ల శ్రీహరి. దూడల బిక్షం గౌడ్ వెన్ రెడ్డి రాజు నియోజకవర్గంలో స్థానిక బీసీ నాయకులు ఇంకా ఎందరో ఉన్నారని ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఎందరో ఆశపడుతున్న వారు ఉన్నారు. పార్టీలు అవకాశం కల్పించడం లేదు. ఎందుకు పార్టీలకు డబ్బు ముఖ్యమా. !! జనం ముఖ్యమా ..!! ప్రధాన పార్టీలకు ఈ బీసీ నాయకులు కనపడరా. ! అని బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..!

**- యాదాద్రి వార్త మిర్రర్ న్యూస్ రిపోర్టర్**

# బహుజన పార్టీ మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గంలో బహుజన సమాజ్వాదులు 2 లక్షల మంది ఉన్న కేవలం 15000 ఉన్న ఆధిపత్య పోరు నడుస్తుందని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో జై శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమం మునుగోడు అధ్యక్షులు పల్లె లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బహుజన వాదుల రెండు లక్షల పైగా ఉన్న నేటి వరకు అసెంబ్లీలో కూర్చోలేదని దీని కారణం రెడ్డిల ఆధిపత్యం పోరు ఉందని అన్నారు.ఐదు సంవత్సరాలుగా ఉండాల్సిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేవలం తన లబ్ధి కోసమే చేయడం దుర్మార్గమైన పనని విమర్శించారు.రానున్న రోజుల్లో మునుగోడు గడ్డపై ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన బహుజన సమాజ్ పార్టీ తరఫున ప్రజల వైపు నిలబడతామని అన్నారు.వచ్చే ఎన్నికల్లో దొరల గడీలను విరగొట్టడానికి మునుగోడు ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో లక్షలది సమస్యలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఏదీ పరిష్కరించకుండా తెరాస బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎవరి లబ్దికోసం వారు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ వ్యవహారం నడుపుతున్నారని విమర్శించారు.రానున్న రోజుల్లో మునుగోడు ప్రజలు బహుజన సమాజ్ పార్టీ కి మద్దతు ఇచ్చి మిగతా పార్టీలకు బుద్ధి చెప్తారని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బీఎస్పీ చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్,రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మురారి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర్రా నిర్మల,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి రాజు,నల్గొండ జిల్లా అధ్యక్షులు బొడ్డు కిరణ్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొండమడుగు రాజు,మునుగోడు ఏసీ కన్వీనర్ ఏర్పుల అర్జున్,మునుగోడు ఎసి మహిళా కన్వీనర్ కత్తుల సంతోష,కో కన్వీనర్ కత్తుల పద్మ, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల కులాన్ని అవమానపరిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### సంచార జాతుల యువజన సంఘము అధ్యక్షుడు పబ్బతి సుధాకర్



చౌటుప్పల్ వార్త మిర్రర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచార జాతుల కులాన్ని అవమానపరుస్తూ మాట్లాడడం సమంజసం కాదని చౌటుప్పల్ సంచార జాతుల యువజన సంఘము అధ్యక్షుడు పబ్బతి సుధాకర్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు రాజకీయ నాయకులు కనీస విజ్ఞత లేకుండా ఇతర కులాల వారిని అవమాన పరుస్తూ మాట్లాడడం పరిపాటిగా మారిందని సంచార జాతుల కులాలు అంటే గౌరవం లేని ఇలాంటి నాయకులు ఎన్నికల సమయంలో అదే సంచారజాతుల దగ్గరికి వెళ్లి వంగి వంగి దండాలు పెడతారు గెలిచిన తర్వాత అవమానపరుస్తూ మాట్లాడుతారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు కావస్తున్న నాయకులే ఇలా కులాల పేరుతో తిట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించని ఇలాంటి నాయకులను తరిమి కొట్టాలని,నాయకులుగా చలామణి అవుతున్న ఇలాంటివారు ప్రజా సేవకు అనర్హులని తెలిపారు. దేశంలో అన్ని కులాలు సమానమ ని కొందరు రాజకీయ నాయకులకు కులాల పేరుతో తిట్టుకోవడం మీద ఉన్న దృష్టి అభివృద్ధిపై లేదని ఇలాంటి తక్కిన కులాలు అంటే గౌరవం లేని వారిని ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. సంచార జాతుల కులాన్ని అవమాన పరుస్తూ మాట్లాడిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు వచ్చే ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి: వైయస్సార్ తెలంగాణ పార్టీ



చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం వీ ఆర్ ఏ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వి ఆర్ ఏ లకు మద్దతుగా వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ ఆర్ డి ఓ అధికారి సూరజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎండి రహీం షరీఫ్ రాష్ట్ర నాయకుడు మాధగోని అంజయ్య గౌడ్ కలసి మాట్లాడుతూ వి ఆర్ ఏ లు గత 13 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిలవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చీమ కుట్టినట్టు కూడా లేదు అన్నారు వి ఆర్ ఏ ల సమస్యలు పట్టించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరిగిన ప్రభుత్వానికి అటు ప్రజలకు సమాచారం అందించే గొప్ప సేవకులు వి ఆర్ ఏ లు అలాంటి వీ ఆర్ ఏ ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సుప్రీం కోర్టు చెప్పిన తీర్పు ప్రకారం సరి అయిన వేతనాలు ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రమోషన్లు ఇవ్వాలి 55 ఏళ్లు దాటిన వీ ఆర్ ఏ కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలి వారు కోరుకున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో వీ ఆర్ ఏ లతో కలిసి వైయస్సార్ తెలంగాణ పార్టీ పక్షాన ఉద్యమం వేగవంతం చేస్తాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల అధ్యక్షుడు బైకానీ నరేందర్ యాదవ్,మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు బనావత్ సుధాకర్ నాయక్, సీనియర్ నాయకుడు గోరింకల నందకుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## వెంకటరెడ్డికి అద్దంకి దయాకర్ బే షరతుగా క్షమాపణ చెప్పాలి



యాదాద్రి. వార్త మిర్రర్ న్యూస్ :యాదాద్రి జిల్లా వ్యాప్తంగా యాదాద్రి భువనగిరి పోచంపల్లి చౌటుప్పల్ అన్ని పట్టణాలలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు యువజన కాంగ్రెస్ నాయకులు చందూరు సభలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వాక్యాలను వెనక్కు తీసుకోవాలి వెంకటరెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేశారు. భువనగిరి పార్లమెంటు అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులని కలిస్తే వెంకటరెడ్డి పై బురద చల్లుతారా వేదిక పైన పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ప్రోత్బలం తోటే అద్దంకి దయాకర్ వెంకట్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేశారని నిజాయితీగల నాయకుడిని కాంగ్రెస్ నుంచి పంపించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పకుంటే జిల్లాలో అడుగుపెట్టనివ్వమని అన్నారు



### వజ్రోత్సవ కానుకగా చేనేతపై జిఎస్టిని తొలగించండి

### తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ది జగదీష్ నేత

యాదాద్రి వార్త మిర్రర్ న్యూస్. భారత స్వాతంత్రోద్యమంలో చేనేత పాత్ర ప్రధానమైనది. చేనేత రంగం భారతదేశ సాంస్కృతిక సంపద. స్వాతంత్రానంతరం చేనేత రంగం పై ఏ ప్రభుత్వాలు కూడా పన్ను వెయ్యలేదు. అన్ని ప్రభుత్వాలు, పార్టీలు చేనేత రంగాన్ని గౌరవిస్తూ చేనేత రంగాన్ని ప్రోత్సహించ డానికి అనేక పథకాలు, రాయితీలు ఇచ్చాయి. కానీ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్న పథకాలు రద్దు చేస్తూ చేనేతపై జిఎస్టి రూపంలో పన్నుల భారం మోపారు. దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాము. భారతదేశ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాల సందర్భంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సంధర్భంగా చేనేతపై జీఎస్టీ పన్ను తొలగించి ఈ దేశ ప్రజలకు, చేనేత రంగానికి కానుకగా ఇవ్వాలని కోరారు. పెద్ది జగదీష్ నేత తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి



**వార్త మిర్రర్ న్యూస్ హైదరాబాద్**

**తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారి మాతృమూర్తి గుగులోత్ దస్మా గారు ఇటీవల మృతి చెందగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి మంత్రి గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ టీ ఎస్ ఐ ఐ సి చైర్మన్ గ్యాదరి బాల మల్లు మహబూబ్ బాద్ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నూకల నరేశ్ రెడ్డి పలువురు నాయకులు**

# టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా కర్నాటి విద్యాసాగర్



నాంపల్లి, వార్త మిర్రర్: నాంపల్లి మండల పగిడిపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య.. ఇటీవల అనారోగ్యంతో మరణించారు. స్థానిక ఎంపిటీసి సభ్యులు అన్నేపాక సరిత-కిరణ్ ద్వారా విషయం తెలుసుకొని కర్నాటి విద్యాసాగర్ 10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గుండెబోయిన రాజమల్లు, మండల నాయకులు బుడిగపాక గోవర్ధన్, కోత్తగోళ్ళ కోండల్, గుండెబోయిన శ్రీశైలం, సుదనబోయిన ఈదయ్య, బొదాసు ఈదయ్య, చంద్రయ్య, యాదయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

చౌటుప్పల్, వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఘనంగా మాజీ సర్పంచ్ దయాకర్ చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర నర్సయ్య గౌడ్,కర్నాటి విద్యాసాగర్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, ఆరో వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు, ఊదరి కిషోర్, జిట్ట కృష్ణ, కొయ్యడి శేఖర్, గ్యార సుధాకర్, కేతరాజు బాలకృష్ణ, అస్లాం ఖాన్, కేతరాజు.శేఖర్, కొయ్యడలింగస్వామి, వీరమల్ల బేబి, కొమ్ము యాదయ్య, నిమ్మల, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## కౌసల్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ బియ్యం వితరణ



స్వర్గీయ జక్కిడి కృష్ణారెడ్డి తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకొని జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కౌసల్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి 50 కేజీల బియ్యం వితరణ చేశారు. జక్కిడి కృష్ణారెడ్డి తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకొని సెంట్రల్ బ్యాంక్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ... ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, టి పి సి సి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... తమ తండ్రి జక్కిడి కృష్ణారెడ్డి స్మారకార్థం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రానున్న రోజులలోజక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా, వైద్యం, పర్యావరణ పరిరక్షణ కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. దానిలో భాగంగా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టామని, ఈరోజు తమ తండ్రి గారి వర్ధంతిని పురస్కరించుకొని కౌసల్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమం బాలురకు 50 కేజీల బియ్యం కూడా వితరణ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జక్కిడి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## త్వరలోనే జయశంకర్ విగ్రహ ప్రతిష్ట

### ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ సహారా రోడ్డులోని సావిత్రి భాయి పూలె విగ్రహం వద్ద పూలె యువజన సంఘం అద్యక్షులు మేడిగ శ్రీదర్ మేరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగొని రామ్మోహన్ గౌడ్, బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగొని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొని ముందుగా ఆచార్య జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జయశంకర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిడికిలి రాజు , తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రంగా రెడ్డి జిల్లా అద్యక్షులు కొంతం యాది రెడ్డి , ఉద్యమకారులు జెనిగె విష్ణువర్ధన్ , కారంగుల నరేందర్ గౌడ్, గోరా శ్యామ్ సుందర్ , మిద్దెల మల్లేష్ గౌడ్ , నరసింహ గౌడ్ తదితరులున్నారు .



## ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళి

చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డిఅనంతరం ఆయన మాట్లాడుతూజయశంకర్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి, పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వం లో సాధించుకున్నామని తెలిపారు. జయశంకర్ సార్ ఆశించినట్లుగానే స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ, సకల జనుల అభ్యున్నతిని సాధిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ కలనుసాకారం చేస్తున్నదని మున్సిపల్ చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి,కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ అందుకున్న జనగాంవాసి లోడే వెంకటేష్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని జనగాం లోని గీత కార్మిక కుటుంబానికి చెందిన లోడే వెంకటేష్ కి సోషల్ వర్క్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ డాక్టరే ట్ ప్రధానం చేసింది. లోడే వెంకటేశం జనగాం గ్రామంలోని 1 నుండి 10వ తరగతి వరకు విద్యను జనగాంలో పూర్తి చేయడం జరిగింది. మాధ్యమిక విద్యను గట్టుపల్ మండలంలో చదివి పీజీ.పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారన్నారు. ఓయూలో ప్రొఫెసర్ రామ్ షఫర్డ్ బీన వేణి పర్యవేక్షణలో గృహహింస నిరోధక చట్టం అమలు హైదరాబాద్ లో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర తెలంగాణ రాష్ట్రం అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ పొందారు.డాక్టరేట్ సాధించిన వెంకటేష్ ని పలుమారు యూనివర్సిటీ విసి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్టర్ గిరిజ, వైస్ ఛాన్సర్ ఓఎస్డి మధుసూదన్ రెడ్డి, కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రధాన ఆచార్యులు, మార్కు పోలోనియస్ సహచర అధ్యాపకులు మిత్రులు కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు




# ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ జయంతి



మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ గారి జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మరియు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ,కర్నాటి విద్యాసాగర్ అనంతరం వారి సేవలను కొనియాడారు వారితోపాటు చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పెద్దిటి బుచ్చిరెడ్డి ,మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్, నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజినీవెంకన్న గౌడ్,సింగారం సర్పంచ్ గుర్రాల పరమేష్ సర్పంచ్ ల ఫోరమ్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు తాస్కానిగూడెం సర్పంచ్ అబ్బానబోయిన లింగయ్య యాదవ్ , మునుగోడు ఎంపీటీసీ-1 బొడ్డు శ్రావణినాగరాజు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శిర్గమళ్ళ కిషోర్,టిఆర్ఎస్ మండల జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ,టిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జెట్టి గణేష్ , కార్మిక విభాగం మండల అధ్యక్షులు కట్కూరి శంకర్ ,తెరాస నాయకులు గోదాల సాగర్ రెడ్డి , దేశిడి వెంకన్న ,టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు వనం శంకర్ , తెరాస యువజన నాయకులు గుర్రాల సురేష్ , పందులు సైదులు, మరియు తదితరులు

## ఆసరా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

### ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివ శంకర్



మునుగోడు. వార్త మిర్రర్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేడు మునుగోడులో ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సాయి సంజీవిని హాస్పిటల్ వైద్య బృందంతో నిర్వహించనున్నారు అలాగే వైద్య పరీక్షల నిమిత్తం మందులు కూడా ఇవ్వబడును అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు



## దశదిన కర్మకు హాజరై ఆర్థిక సహాయం అందజేసిన కంచర్ల

మర్రిగూడ, వార్త మిర్రర్ : మర్రిగూడ మండల ఇందుర్తి గ్రామంలో ఏరుకొండ వెంకటమ్మ మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి చిత్రం పూలమాలవేసి నివాళులర్పించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భవనం శ్రీనివాస్ రెడ్డి,దాడి శ్రీనివాస్ రెడ్డి, దేశిడి సురేందర్ రెడ్డి, బల్వారి నర్సింహ, జిల్లా యువజన నాయకులు కందుల రాజు గౌడ్, ఆకాష్, ఏరుకొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...

# సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సమావేశం



చిట్యాల. వార్త మిర్రర్ : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం సిపిఎం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సభలు,సమావేశాలు,సెమినార్ లు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనం లో శనివారం నాడు పార్టీ చిట్యాల,నార్కట్ పల్లి మండల కమిటీ ల సంయుక్త సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమ దినం,14వ తేదీ న వివిధ గ్రామాలలో జనజాగృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్,కమ్యూనిస్టు నాయకుల త్యాగాలు మరువలేనివని అన్నారు.గాంధీజీ ని కొనియాడిన వాళ్ళే గాడ్సే విగ్రహం ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ప్రచార కార్యక్రమంలో ఎండగట్టనున్నట్లు తెలిపారు. ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,పార్టీ మండల కార్యదర్శిలు అవిశెట్టి శంకరయ్య,అరూరి శ్రీను,చెర్కు పెద్దులు,మండల పార్టీ నాయకులు నారబోయ్న శ్రీనివాసులు,కత్తుల లింగస్వామి,బొబ్బిలి సుధాకర్ రెడ్డి,కల్లూరి కుమార స్వామి,మెట్టు నర్సింహ,అక్కనపల్లి నాగయ్య,నకిరేకంటి రాములు,మేడి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అల్లం దేవి చెరువు గ్రామంలో ఆచార్య జయశంకర్ జయంతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర్వి యాదయ్య గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసి స్వరాష్ట్ర సాధనకు మార్గం సుమగం చేసిన మహనీయులు, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు



## ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కలిసిన యూత్ కాంగ్రెస్ నేత పెద్దగోని రమేష్ గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: కాంగ్రెస్ అధినాయకత్వం పిలుపుమేరకు మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తెలంగాణ ఉద్యమకారుడు పెద్దగొని రమేష్ గౌడ్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు నియోజకవర్గ పరిస్థితులను అంచనా వేసేందుకు నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామల నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ముకుల్ సాత్విక్ వాస్నిక్ తో భేటీ అయ్యారు



## ఘనంగా అబ్బగోని రాజ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ జవహర్ నగర్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ నాయకుడు అబ్బగోని రాజు గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం అంబెడ్కర్ నగర్ లో స్నేహితులతో కలసి జరుపుకున్నారు. మిత్రులందర్ కలిసి రాజు గౌడ్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో.పొలాస సాయి కుమార్, ప్రసాద్,నరేష్, యుగంధర్, నరేందర్, సతీష్ గౌడ్, నాగరాజ్, ఫయాజ్, బాలకృష్ణ, కిరణ్ కుమార్, కిరణ్, వేణు, ఇతర మిత్రులు పాల్గొన్నారు

## అద్దంకి దయాకర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్షమాపణ చెప్పాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : చండూరు లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని. సభా వేదికపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలని,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్టీని నమ్ముకుని ఎన్నో పదవులు అనుభవించి సీనియర్ నాయకులుగా ప్రజల మధ్యన ఉంటూ అనునిత్యం ప్రజా సేవకై పోరాడుతు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయకుండా పార్టీ నే ప్రాణంగా పెట్టి ఉంటున్న వెంకటరెడ్డిని వేదికపై అనుచిత వ్యాఖ్యలు చేసి అనడం సరైనది కాదు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో పదవిని త్యాగం చేసి తెలంగాణ కోసం ప్రజల ముందుకు వచ్చిన నాయకుడు ప్రజలే ముఖ్యం పదవి కాదని తెలంగాణ ఉద్యమంలో పోరాడిన నాయకుడు ఏనాడు కూడా పార్టీ నాయకులను ఏ ఒక్కరిని ఉద్దేశించి ఇలాంటి సభలల్లో ఏనాడు ఎవరిని ఒక మాట కూడా అనని వ్యక్తిని పట్టుకొని అసభ్య పదవజాలతో దూషించటం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను కార్యకర్తల మనోభావాలను పూర్తిగా దెబ్బతీశారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న సందర్భంలో ఇలాంటి వాక్యాలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ మనోభావాలను. సిద్ధాంతాలను అవమానం చేశారని .ఇలాంటి సంఘటనలు పునర్వృతం కాకుండా పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటించకుండా మనల్ని మనమే విమర్శించుకుని ఇతర పార్టీల ముందు తక్కువ కావడం పార్టీని అవమానపరిచారని ఆయన అన్నారు

## మిషన్ భగీరథ, కాకతీయ పథకాలకు కేంద్రం నిధులు ఇవ్వలేదన్నది వాస్తవం కాదా..?

### నీతి ఆయోగ్ సూటిగా జవాబు చెప్పాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద్, వార్త మిర్రర్ : మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు మీరు సిఫార్సు చేసినా కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా..? సూటిగా, స్పష్టంగా సమాధానం ఇవ్వాలి అని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ నీతి ఆయోగ్ కు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈరోజు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ పై నీతి ఆయోగ్ స్పందించిన అంశంపై వినోద్ కుమార్ ప్రశ్నలను కురిపించారు. మిషన్ భగీరథకు రూ. 19,250 కోట్లు, మిషన్ కాకతీయకు రూ. 5,000 ( ఐదు వేల కోట్లు ) వేల కోట్లు కలిపి మొత్తం 24,250 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నీతి ఆయోగ్ కేంద్ర ప్రభుత్వానికి దాదాపు ఐదేళ్ల క్రితం సిఫార్సు చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా రాష్ట్రానికి విడుదల చేయలేదని, ఇది వాస్తవం కాదా..? అని వినోద్ కుమార్ నీతి అయోగ్ ను ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు లేవనెత్తిన అంశంలో తప్పు ఎక్కడ ఉందని వినోద్ కుమార్ నీతి అయోగ్ ను ప్రశ్నించారు. ఈ రెండు పథకాలకు కేంద్ర ప్రభుత్వం నయా పైసా కూడా ఇవ్వని మాటా నిజం కాదా..? సూటిగా సమాధానం ఇవ్వాలని వినోద్ కుమార్ నీతి అయోగ్ కు డిమాండ్ చేశారు.



## ఓట్ల కోసం డబుల్ బెడ్ రూం పథకం

### ప్రజలను మభ్యపెడుతున్న గులాబీ సర్కార్: కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి

ఎల్బీనగర్, వార్త మిర్రర్ :మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ కమ్యూనిటీ హాల్, ఎస్ కే గార్డెన్ కేంద్రాల ద్వారా జి హెచ్ ఎం సి సిబ్బంది దరఖాస్తు చేసుకున్న డబుల్ ఇళ్ల ఆశావహులను పిలుచుకొని ఓటర్ ఐడి కోసం పేద ప్రజలను మభ్యపెడుతున్నారని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి గులాబీ సర్కారు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ల కోసం మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న నిరుపేద ప్రజలు అన్ని వివరాలు దరఖాస్తులో ఉన్న మళ్ళీ కేవలం ఓటర్ ఐడి నెంబర్ల రాసుకుంటున్నారని మరోసారి రానున్న ఎన్నికల స్టంట్స్ కోసమే కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికే డబుల్ ఇళ్ల ఆశ చూపుతున్నారని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 70వేల దరఖాస్తులకు గాను 1100 డబుల్ ఇళ్ల నిర్మాణం చేశారని అందులో 500 డబుల్ ఇల్లు ఇవ్వడం జరిగిందని ఇంతమంది ఆశావహులను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రజలు ఎన్నో సమస్యలతో అల్లాడుతుంటే ఎవ్వరినీ ప్రలోభ పెట్టడానికి కేసీఆర్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని స్వార్ధ పనుల కోసం ఇలా వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఎవ్వరి అనుమతి తీసుకొని ప్రజల వద్ద ఓటర్ ఐడు నెంబర్లు తీసుకుంటున్నారని దీని పై ఎన్నికల కమీషనర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# ఈఎంఐలు మరింత భారం!

## కీలక రెపో రేటును మరో అరశాతం పెంచిన ఆర్‌బీఐ

## దీంతో 5.4 శాతానికి అప్ మూడు నెలల్లో 1.4 శాతం పెంపు

## మరింత పెరగనున్న గృహ, వాహన, వ్యక్తిగత రుణ రేట్లు

## 2022-23లో 6.7 శాతం వద్దే రిటైల్ ద్రవ్యోల్బణం అంచనా

## జీడీపీ వృద్ధి అంచనా 7.2 శాతం వద్ద యథాతథం



ముంబై: గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు మరింత భారమయ్యేలా రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కీలక పాలసీ రేట్లను మరోసారి పెంచింది. ధరల కట్టడే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు.. రెపోను మరో 50 బేసిస్ పాయింట్లు లేదా 0.5 శాతం (100 బేసిస్ పాయింట్లు 1%) పెంచాలని గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. దీంతో రెపో 5.4 శాతానికి చేరింది. మే నెల నుంచి రెపో రేటు 1.4 శాతం పెరిగినట్లయ్యింది. వ్యవస్థలో లిక్విడిటీ (ద్రవ్య లభ్యత)ని తగ్గించి తద్వారా ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్నది ఈ ఇన్‌స్ట్రుమెంట్ ఉద్దేశం. ఈ ప్రభావంతో బ్యాంకులు కూడా వడ్డీరేట్లను ఇంకాస్త పెంచనుండటంతో రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) ఎగబాకనున్నాయి. కాగా, రిటైల్ ద్రవ్యోల్బణం 2022%--%23లో 6.7%గా ఉంటుందన్న అంచనాలను యథాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ పాలసీ పేర్కొంది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు విషయంలోనూ అంచనాను యథాతథంగా 7.2 శాతం వద్ద కొనసాగించింది.

### కోవిడ్%--%19 కన్నా పావుశాతం అధికం...

తాజా పెంపుతో రెపో రేటు కరోనా ముందస్తు స్థాయికన్నా పావుశాతం అధికం కావడం గమనార్హం. వృద్ధి మందగమనాన్ని నిరోధించడానికి 2019 ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ 2020 మే 22 వరకూ మొత్తం 250 బేసిస్ పాయింట్ల రెపో రేటును తగ్గించింది.ఇందులో మహమ్మారి ప్రారంభమైన తర్వాత (2020 మార్చి నుంచి 2020 మే మధ్య) తగ్గింపే 115 బేసిస్ పాయింట్లు. అంటే మహమ్మారికి ముందు వరకూ రెపో రేటు 5.15 శాతంగా ఉంది. 2020, మే 22న రుణ రేటును కనిష్ట స్థాయికి (4 %కి) తగ్గించిన నాటి నుంచి 4% వద్ద రెపో రేటు (వరుసగా 11 ద్వైమాసిక సమావేశాల్లో యథాతథ నిర్ణయం) కొనసాగింది. ద్రవ్యోల్బణం కట్టడిలోనే ఉంటుందన్న భరోసాను ఇస్తూ, వృద్ధే లక్ష్యంగా సరళతర ద్రవ్య పరపతి విధానాన్ని ఆర్‌బీఐ కొనసాగిస్తూ వచ్చింది. నాలుగేళ్ల తర్వాత (2018 ఆగస్టు అనంతరం) మొదటిసారి ఆర్‌బీఐ మే 4వ తేదీన ఆకస్మికంగా రెపో రేటును 0.40 శాతం పెంచింది. జూన్ 8వ తేదీన మరో 50 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనితో బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్ల పెంపును షురూ చేశాయి.

### పాలసీ ముఖ్యాంశాలు...

- 2022%--%23లో జీడీపీ 7.2 శాతంగా అంచనా. వరుసగా నాలుగు త్రైమాసికాల్లో 16.2 శాతం, 6.2 శాతం, 4.1 శాతం, 4 శాతం వృద్ధి రేట్లు నమోదవుతాయని పాలసీ భావిస్తోంది.
- రిటైల్ ద్రవ్యోల్బణం 6.7 శాతం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 6.7 శాతంగా అంచనా వేయగా, వరుసగా 2,3,4 (2022 జూలై%--%మార్చి 2023) త్రైమాసికాల్లో 7.1%, 6.4%, 5.8 శాతాలుగా నమోదవుతాయి. 2023%--%24 మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్%--%జూన్) 5%కి ఇది దిగివస్తుంది.
- భారత్ వద్ద ప్రస్తుతం 550 బిలియన్ డాలర్లకుపైగా ఉన్న విదేశీ మారకద్రవ్య నిల్వలు అంతర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకోగలిగిన స్థాయిలో ఉన్నాయి. అధిక ఫారెక్స్ నిల్వలు ఉన్న దేశాల్లో భారత్ నాల్గవ స్థానంలో ఉంది.
- వృద్ధి ధోరణి కొనసాగేలా తగిన చర్యలు తీసుకుంటూనే ద్రవ్యోల్బణం నియంత్రణే లక్ష్యంగా సరళ పాలసీ విధానాన్ని ఉపసంహరించుకోవడంపై ద్రవ్య విధాన కమిటీ దృష్టి సారిస్తుంది.
- ఏప్రిల్‌తో ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు 4వ తేదీ వరకూ డాలర్ మారకంలో రూపాయి మారకపు విలువ 4.7 శాతం పతనమైంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థూల ఆర్థిక మూలాధారాల బలహీనత కంటే, అమెరికా డాలర్ విలువ పెరగడం వల్ల రూపాయి విలువ మరింతగా క్షీణించింది. అయినా డాలర్ మారకంలో మిగిలిన దేశాలతో పోల్చితే భారత్ కరెన్సీ పటిష్టంగానే ఉంది.
- భారత్‌లోని తమ కుటుంబాల తరపున యుటిలిటీ, విద్య చెల్లింపుల కోసం ఎన్‌ఆర్‌ఐలు భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్)ను వినియోగించుకునేలా తగిన యంత్రాంగాన్ని రూపొందించనుంది.
- 2021 ఏప్రిల్%--%జూన్ మధ్య దేశానికి వచ్చిన ఎఫ్‌డీఐల పరిమాణం 11.6 బిలియన్ డాలర్లు అయితే, 2022 ఇదే కాలంలో ఈ పరిమాణం 13.6 బిలియన్ డాలర్లకు చేరింది.
- తదుపరి ద్వైమాసిక సమావేశం సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ మధ్య జరగనుంది.

### డిపాజిట్లను సమీకరించుకోండి!

రుణ వృద్ధికిగాను బ్యాంకులు సెంట్రల్ బ్యాంక్ డబ్బుపై శాశ్వతంగా ఆధారపడ జాల వు. రుణ వృద్ధికిగాను బ్యాంకింగ్ తన సొంత వనరులపై ఆధారపడాలి. మరిన్ని డిపా జిట్లను సమీకరించాలి. బ్యాంకులు ఇప్పటికే రెపో రేట్ల పెంపు ప్రయోజనాన్ని తమ డిపాజిటర్లకు అందించడం ప్రారంభించాయి. ఇదే ధో రణి కొనసాగుతుందని భావిస్తున్నాం. తద్వారా వ్యవస్థలో తగిన లిక్విడిటీ కూడా ఉంటుంది.

**- శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నర్**

### ఐసీఐసీఐ, పీఎన్‌బీ వడ్డింపు..

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రుణాలపై రేట్లను పెంచుతున్నట్టు ప్రకటించాయి. కీలక రెపో రేటును ఆర్‌బీఐ అరశాతం పెంచుతున్నట్టు ప్రకటించిన రోజే ఈ బ్యాంకులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటును 9.10%కి పెంచింది. పీఎన్‌బీ రెపో ఆధారిత రుణ రేట్లను 7.40% నుంచి 7.90%కి పెంచినట్టు ప్రకటించింది. ఈ నెల 8 నుంచి కొత్త రేట్లు అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ తెలిపింది.

# పక్కాగా ఈ-పంట



## నమోదు ప్రక్రియను ప్రతిరోజు నిశితంగా పరిశీలించాలి

## వైఎస్సార్ ఉచిత పంటల బీమా- పీఎంఎఫ్‌బీవై అనుసంధానం

## తద్వారా రైతులకు గరిష్టంగా లబ్ధి చేకూర్చేలా చర్యలు

## ఖరీఫ్ సీజన్‌లో ఏ దశలోనూ ఎరువుల కొరత రానీయొద్దు

## డ్రోన్ల ఏర్పాటుకు రైతు కమిటీలు.. మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ

## విత్తనాల సరఫరా, ఎరువుల పంపిణీ, పంట ధరలపై ఎప్పటికప్పుడు సమాచారం

## యంత్ర సేవా కేంద్రాల ద్వారా రైతులకు మరిన్ని పరికరాలు

అమరావతి: ఖరీఫ్ సీజన్‌లో ఈ%--%పంట నమోదు పక్కాగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా ఆస్కారం ఇవ్వని రీతిలో వంద శాతం పంట నమోదు జరిగేలా చూడాలన్నారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)తో అనుసంధానిస్తూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచే అమలు చేస్తున్నందున రైతులకు గరిష్టంగా లబ్ధి చేకూర్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఈ%--%క్రాప్ నమోదు ప్రక్రియను ప్రతి రోజూ నిశితంగా పరిశీలించాలని, నమోదైన తర్వాత ప్రతి రైతుకు భౌతిక, డిజిటల్ రశీదులు ఇవ్వాలని చెప్పారు. ఈ%--% పంట నమోదుతో పాటు వేలి ముద్రలు తీసుకోవడానికి ఉపయోగిస్తున్న ఈకేవైసీని ఇక నుంచి నో యువర్ క్రాప్ (మీ పంట తెలుసుకోండి) అంటూ ప్రచారం చెయ్యాలని సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో ఏక్కడైనా పొరపాట్లు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలని, ఆర్బీకేల్లోని వ్యవసాయ, రెవెన్యూ సహాయకులు ఈ%--%పంట నమోదు ప్రక్రియను సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎం ఇంకా ఏమన్నారంటే..

### ఇన్‌పుట్స్ నాణ్యతపై దృష్టి సారించండి

ఆర్బీకేల ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న విత్తనాల నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు జరిపించాలి. ప్రస్తుత సీజన్‌లో ఎరువుల కోసం ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి. ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలి. ఆర్బీకేల ద్వారా విత్తనాల పంపిణీ, ఎరువుల సరఫరా ఇన్‌పుట్స్ పంపిణీ, అందిస్తోన్న సేవలు, వ్యవసాయ ఉత్పత్తులకు అందుతున్న ధరలు తదితర అంశాలపై వ్యవసాయ సహాయకుల నుంచి ప్రతి రోజూ సమాచారం తెప్పించుకోవాలి. ఆర్బీకేల్లో ప్రతి కియోస్క్ పని చేసేలా చర్యలు తీసుకోవాలి. వాటికి సవ్యంగా ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా? లేదా? అన్న దానిపై నిరంతరం పరిశీలన చేయాలి. అవి సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే. వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాల ద్వారా రైతులకు మరిన్ని పరికరాలు ఇవ్వాలి. వ్యక్తిగత పరికరాల పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయ్యాలి. మండలానికి 3 ఆర్బీకేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా తొలి దశలో 2 వేల ఆర్బీకేల పరిధిలో డ్రోన్‌లు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. తొలుత మాస్టర్ ట్రైనర్లను తయారు చేయాలి.




## అబ్ క్యా హెూగా జీ?

దేశ టెలికమ్యూనికేషన్ రంగ సాంకేతిక ప్రస్థానంలో ఇది పెద్ద ముందడుగు. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న 5జీ సాంకేతికతను అందిపుచ్చుకొని, అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియ ఇక జోరందుకోనుంది. ఇప్పుడిక భారత్ సైతం అమెరికా, చైనా, దక్షిణ కొరియా, ఫిలిప్పైన్స్, కెనడా, బ్రిటన్ సరసన ప్రపంచ 5జీ పటంలో స్థానం సంపాదించుకోనుంది. ఆ ప్రక్రియలో ఓం ప్రథమంగా దేశంలో మునుపెన్నడూ లేనంతటి అతి పెద్ద 5జీ స్పెక్ట్రమ్ వేలం సోమవారం ముగిసింది. ఏడు రోజుల్లో దాదాపు 40 రౌండ్ల పాటు సాగిన వేలంలో, వివిధ బ్యాండ్ల విక్రయంతో ప్రభుత్వం ఊహించిన దాని కన్నా చాలా ఎక్కువగా రూ. 1.5 లక్షల కోట్ల పైగా ఆదాయం సమకూరడం విశేషమే. ఇక అనుకున్నది అనుకున్నట్టు జరిగితే ఈ ఏడాది ముగిసే లోగా కనీసం దేశంలోని కొన్ని నగరాల్లోనైనా మొబైల్ ఇంటర్నెట్ ఇప్పటి 4జీ సేవల కన్నా పది రెట్ల వేగం పుంజుకుంటుంది. మూడు రోజుల్లోనే ముగిసిపోతుందన్న అంచనాకు భిన్నంగా ఏడు రోజులు దిగ్విజయంగా వేలం సాగింది. మొత్తం 72 గిగాహెర్ట్జ్ మేర స్పెక్ట్రమ్ వేలానికి పెడితే... అందులో 51.2 గిగా హెర్ట్జ్, అంటే 71 శాతం అమ్ముడైంది. దేశంలోని అన్ని సర్కిళ్ళలో వ్యాపించడానికి ఇది సరిపోతుం దని సర్కారు వారి మాట. రాగల రెండు, మూడేళ్ళలో 5జీ సేవలు విస్తరిస్తాయని అంచనా. తాజా వేలంలో రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్%--%ఐడియా, కొత్తదైన అదానీ ఎంటర్ ప్రైజెస్... ఈ నాలుగు ప్రధాన సంస్థలే పాల్గొన్నాయి. అయినా, అన్ని బ్యాండ్లలోనూ గణనీయ మొత్తంలో స్పెక్ట్రమ్ అందుబాటులో ఉండడం, వేలంపాటదార్ల అతి దూకుడుతో ధరలు అతిగా పెరగకుండా తగినన్ని నియంత్రణలు పెట్టడంతో మొత్తం మీద ప్రక్రియ బాగానే సాగిందను కోవాలి. రిలయన్స్ జియో అత్యంత భారీగా రూ. 88 వేల కోట్ల పైగా వెచ్చించి, 5జీ స్పెక్ట్రమ్‌లో దాదాపు సగం చేజిక్కించుకుంది. అంతేకాక, ప్రపంచవ్యాప్తంగా 5జీ వ్యవస్థ బాగా అభివృద్ధి అయిన అతి కీలక 700 మెగాహెర్ట్జ్ బ్యాండ్‌ను ఇప్పుడు దక్కించుకున్న ఏకైక సంస్థ కూడా జియోనే! 5జీకి వాడే మూడు బ్యాండ్లలోనూ స్పెక్ట్రమ్ కోసం సంస్థలు పోటీపడ్డాయి. మిడ్%--%ఫ్రీక్వెన్సీ 'సి' బ్యాండ్ పట్ల ఆసక్తి అధికంగా వ్యక్తమైంది. మిగిలిన బ్యాండ్ల కన్నా 700 మెగాహెర్ట్జ్ బ్యాండ్‌ది అధిక ధర. కాబట్టి 2016, 2021లలో స్పెక్ట్రమ్ వేలంపాటల్లో లానే ఈసారీ అది అమ్ముడుపోక పోవచ్చని సర్కార్ భావించింది. తీరా ఆ బ్యాండ్ అమ్ముడై, 600 మెగాహెర్ట్జ్ బ్యాండ్ అమ్ముడవకుండా మిగిలి పోయింది. వినియోగదారుల సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కవరేజ్‌కు 700 బ్యాండ్ అత్యుత్తమం. 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధి దాకా దాని కవరేజ్ ఉంటుందని ఓ లెక్క. అలా డేటా నెట్‌వర్క్‌లకూ, కస్టమర్ల సేవలకూ అది అనుకూలం. అందుకే, మొత్తం అన్ని బిడ్లలోకీ రెండో అత్యధిక మొత్తానికి (రూ. 39,720 కోట్లకు) అది అమ్ముడైంది. వెరసి, ఇతర పోటీదార్లతో పోలిస్తే, 5జీతో వినియోగదారుల్లో ముందుగా చొచ్చుకుపోవడానికి జియో చేతిలో ఇది పెద్ద అస్త్రం కానుంది. 2010 నుంచి ఇప్పటి దాకా జరిగిన 8 వేలంపాటలూ చూస్తే%--% ప్రభుత్వానికి ఈసారి 5జీలో వచ్చిన రూ. 1.5 లక్షల పైచిలుకు కోట్లే అత్యధిక ఆదాయం. గత ఏడాది 4జీ వేలంలో వచ్చిన రూ. 77,815 కోట్లకు ఇది రెట్టింపు. అలాగే, 2010లో 3జీ వేలంలో దక్కిన రూ. 50,968 కోట్లకు ఇది మూడు రెట్లు. నిన్నటి దాకా 2015లో వచ్చిన రూ. 1.10 లక్షల కోట్లే అత్యధికం కాగా, తాజా వేలం దాన్ని అధిగమించింది. ఇక, దాదాపు 10 కోట్ల సెల్‌ఫోన్ కనెక్షన్ల ఉత్తరప్రదేశ్ (తూర్పు) సర్కిల్ ఉండడంతో ఒక్క 1800 బ్యాండ్‌కే ఈసారి ఎక్కడ లేని పోటీ జరిగింది. మిగిలిన బ్యాండ్లన్నీ తమ తమ రిజర్వ్ ధరల్లోనే అమ్ముడవగా, ఈ ఒక్కటీ దాన్ని దాటి, 80 శాతం ఎక్కువకు అమ్ముడ వడం విశేషం. ఇక్కడా ఎయిర్‌టెల్ మీద జియోదే పైచేయి అయింది. ఇప్పుడు స్పెక్ట్రమ్‌ను కొన్న సంస్థలు మొత్తం 20 సమాన వాయిదాల్లో, ప్రతి ఏడాదీ ఆరంభంలోనే ముందస్తుగా ప్రభుత్వానికి చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. ఒకవేళ 5జీలో అనుకున్నంత విజయం సాధించకపోతే, ఈ సంస్థలు పదేళ్ళ తర్వాత కావాలంటే తమ స్పెక్ట్రమ్‌ను వెనక్కి అప్పగించేయవచ్చనేది వెసులుబాటే. నిజానికి ప్రభుత్వ రంగ బీఎస్‌ఎన్‌ఎల్‌ను కొట్టి, ప్రైవేటుకు పంచిపెట్టడంలో ముందున్న మన సర్కార్లు 5జీలోనూ ఆ పనే చేశాయి. అయితే, 5జీలో మనం ఇప్పటికే ఆలస్యమయ్యాం. బ్యాండ్లు కొన్న ప్రైవేట్ టెలికామ్ సంస్థలకూ ఇల్లలకగానే పండగ కాదు. గతంలో పాత టెక్నాలజీల నుంచి 3జీ, 4జీ టెక్నాలజీలకు ఎగబాకినప్పుడల్లా కస్టమర్లు వాడే డేటా పెరిగింది. కానీ, 5జీ ద్వారా ఇప్పటికిప్పుడు అలా డేటా వినియోగం పెరగకపోవచ్చు. ఎందుకంటే ఇప్పటికే మొత్తం చందా దార్లలో వైర్‌లెస్ డేటా చందాదార్లు నూటికి 70 మందికి పైనే ఉన్నారు. కాబట్టి, 5జీ తీసుకున్న సంస్థలు తమ నెట్‌వర్క్‌ను మరింత ఉన్నతీకరించుకోవడానికి కొంత వ్యవధి పడుతుంది. అలాగే, ప్రపంచంలో ఎక్కడా తొలి ఏళ్ళలోనే 5జీ భారీగా ఆదాయం తెచ్చిపెట్టలేదు. ఇది కఠోర వాస్తవం. ఆ పాఠాలకు తగ్గట్టే సంస్థలు తమ ఆదాయవ్యయాలను అదుపులో పెట్టుకోవాలి. మరో సవాలేమిటంటే – అంతర్గత వినియోగ నిమిత్తం టెక్ సంస్థలకు నామమాత్రపు ధరకే 5జీ అందుబాటులోకి రానుంది. ఈ పోటీని టెలికామ్ సంస్థలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోపక్క మన దేశంలో ఎక్కువమంది ఇప్పటికీ చౌకైన ఫోన్లే వాడుతున్నారు. మరి, అందరినీ 5జీకి అనువైన కొత్త ఫోన్ల వైపు మళ్ళించడమూ సులభమేమీ కాదు. అసలు కథ ఇప్పుడే షురూ అయిందిజీ!



## పొద్దున్నే ఆ వాసన భలే ఉంది: ఎలాన్ మస్క్ భారీ ప్లాన్లు!

న్యూఢిల్లీ: హై స్పీడ్ స్టార్‌లింక్ శాటిలైట్లను ప్రవేశపెట్టిన బిలియనీర్,స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ తాజాగా రాకెట్ల లాంచింగ్, లాంచ్ ప్యాడ్‌పై ట్వీట్ చేశారు. రాకెట్ లాంచ్‌ప్యాడ్‌కు తరలింపు అంటూ ఒక వీడియోను పోస్ట్ చేశారు. అలాగే ఐ లవ్ దట్ స్మెల్ ఆఫ్ హైడ్రాలిక్ లిక్విడ్ అంటూ ట్వీట్ చేశారు. స్టార్‌లింక్ ప్రాజెక్ట్‌లో భాగంలో ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీ వేలాది ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెడుతోందన్న అంచనాలకు ఇంది మరింత బలాన్నిచ్చింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and
Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038